17వ వసంతంలోకి
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
బుధవారం 13 మార్చి 2024 | పేజీలు : 10

## నేను నాయకుడిని కాదు.. మీ సేవకుడిని..



- పెద్దేముల్ మండలంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు - రాజకీయ పార్టీలు అన్నాక చేరికలు తప్పవు - పార్టీలో గ్రూపు రాజకీయాలకు తావులేదు - బీజేపీ మోసపూరిత మాటలు నమ్మొద్దు - చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని సీఎంకు కానుకగా ఇద్దాం

పెద్దెముల్, మేజర్‌న్యూస్ (మార్చి 12)ః 3లో

## ప్రభుత్వ భూములను...
# ఆక్రమిస్తే ఉపేక్షించం

- మొయినాబాద్ తహశీల్దార్ గౌతమ్ కుమార్ హెచ్చరిక
- కబ్జాకోరులపై క్రిమినల్ కేసులు పెడతాం
- హిమాయత్‌నగర్, చిల్కూరు రెవెన్యూ పరిధిలో చోటు చేసుకున్న కబ్జాలను తొలగించిన రెవెన్యూ అధికారులు
- ప్రతిఘటించిన కబ్జాదారులు
- రెవెన్యూ అధికారులపై దాడులకు విఫలయత్నం
- తాము లోకల్... నీ అంతుచూస్తామంటూ తహశీల్దార్‌ను బెదిరించిన కలగూర గంప నిర్వాహకులు
- నీ ఆస్తులేమైనా లాక్కున్నామా.? అంటూ ఘీంకరింపు
- ఏం చేసుకుంటావో చేసుకో... నీ అంతచూస్తామంటూ బెదిరింపులు



తహశీల్దార్ గౌతమ్‌కుమార్, రెవెన్యూ అధికారులపైకి దూసుకువెళుతున్న కలగూర గంప నిర్వహకుడిని అడ్డుకుంటున్న పోలీసులు

మొయినాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 12) : ప్రభుత్వ భూములను కబ్జాచేసిన వారు ఎంతటి వారైనా సరే వదిలేది లేదు. చట్టప్రకారం చర్చలు తీసుకుంటాం. క్రిమినల్ కేసులు నమోదు చేసి జైల్లో పెట్టిస్తాం. అంటూ మొయినాబాద్ మండల తహశీల్దార్ గౌతం కుమార్ అన్నారు. మండల పరిధిలోని హైద రాబాద్ – బీజాపూర్ ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న హిమా యత్‌నగర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 151లో 3.25 ఎకరాలు, సర్వే నెంబర్ 277లో 1.06 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమంగా ప్రహరిని నిర్మించిన విషయాన్ని గుర్తించిన అధికారులు మంగళవారం నాడు స్థానిక పోలీసుల సాయం తీసుకొని జేసీబీ పెట్టి కూల్చివేశారు. ఈ క్రమంలో కొంత ఉద్రిక్తత చోటు చేసుకుంది. చిల్కూర్ రెవెన్యూ పరిధి లోని 277 సర్వే నంబర్‌ని ప్రభుత్వ భూమిని కబ్జా చేసి కల గూర గంప అనే పేరుతో వ్యాపారాన్ని నిర్వహిస్తున్న వ్యక్తి తన అనుచరులతో కలిసి రెవెన్యూ అధికారులను బూతులు తిడుతూ దాడులకు యత్నించాడు. నీలాంటి వాళ్లు వస్తుంటారు. వెళుతుంటారు. నేను లోకల్ ఇక్కడే ఉంటాం... ప్రభుత్వ భూ ములను కబ్జా చేస్తాం. మమ్ములను ప్రశ్నిస్తే... ప్రభుత్వ అధికా రులైనా సరే తాటతీస్తామని స్థానిక తహశీల్దార్ గౌతమ్ కుమార్, ఆర్.ఐ రోజారాణిపై దాడికి దిగారు. మీరు ప్రభుత్వ అధికా రులైతే ఏంటీ... రెవెన్యూ అధికారులైతే ఏంటీ... నన్నేమి చేయలేరని హెచ్చరించారు. మిగతా 2లో



హిమాయత్‌నగర్ రెవెన్యూ పరిధిలో నేలమట్టం చేసిన కబ్జా



చిల్కూరు రెవెన్యూ పరిధిలో కబ్జాకు గురైన ప్రభుత్వం భూమి

## కామపిశాచి డాక్టర్ అహ్మద్‌పై కేసు నమోదు

- అత్యాచారనికి గురైన మంజుల ఫిర్యాదుతో కేసులు నమోదు
- అత్యాచారంతోపాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు
- తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి



తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 12)ః తాండూరు పట్టణానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ అహ్మద్ పై హత్యాచారం కేసు తోపాటు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను తాండూరు పోలీసులు ఎట్టకేలకు నమోదు చేశారు. అహ్మద్ క్లినిక్‌లో నర్సుగా పనిచేస్తున్న మంజులకు మత్తు మందు ఇచ్చి హత్యాచారం చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు రెండు రోజుల క్రితం సోమవారం సాయంత్రం మంజుల తాండూరు టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మిగతా 3లో



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

## ఎన్నికల నిర్వహణకు
# అన్నివిధాలా సన్నద్ధం కావాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 12)ః పార్ల మెంటు ఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం ద్వారా ఏ క్షణంలోనైనా షెడ్యూల్ వెలువడే అవకాశం ఉన్నందున ఎన్నికల నిర్వహణ కోసం అన్ని విధాలుగా సన్నద్ధమై ఉండాలని, ఎన్నికల ఏర్పాట్లను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచిం చారు. మంగళవారం సాయం త్రం జిల్లా కలెక్టర్లు, అసెంబ్లీ నియో జకవర్గాల ఎన్నికల రిట ర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన ఎన్నికల మిగతా 3లో



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, అధికారులు

## ముస్లిం, మైనార్టీలకు మాజీ సర్పంచ్ ఎల్.ఎన్.రెడ్డి ఇఫ్తార్ విందు

### రంజాన్ మాస ప్రారంభ నేపథ్యంలో తొలగిరోజు ఉపవాస దీక్షలు విరమింపజేసిన ఎల్.ఎన్.రెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 12) : పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకొని ముస్లిం, మైనార్టీలకు కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాస ఉపవాస దీక్షలు ప్రారంభ నేపథ్యంలో మంగళవారం కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలో పాత మజీద్, కొత్త మజీద్‌ల వద్ద మాజీ సర్పంచ్ ఎల్.ఎన్.రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మిలిత సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ముస్లింలు సోదర భావం కలిగి ఉండాలని కోరారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మసీదుల దగ్గర ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులతో ఆయన తొలిరోజు ఉపవాస దీక్ష విరమింపజేశారు. అదేవిధంగా పవిత్ర రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలో



ఉండే ముస్లిం సోదరుల సౌకర్యార్థం రంజాన్ మాసం పొడవునా మజీదులో చల్లటి సురక్షితమైన మంచినీరు అందించనున్నట్లు తెలిపారు. ఉపవాస దీక్షల విరమింపజేసిన మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహ్మారెడ్డిని ఈ సందర్భంగా ముస్లీం, మైనార్టీలు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ పెద్దలు మోలీసాబ్ అబ్దుల్ రావూఫ్, కో–ఆప్షన్ సభ్యులు జానిమియా, మండల కోఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, సీనియర్ నాయకులు జహంగీర్ అలీ, జావేద్, ఇర్షద్, ఇమ్రాన్ , సులేమాన్, నాయకులు రామచంద్రయ్య, వెంకటేశ్, భిక్షపతి, మహేష్, చెన్నయ్య, సురేష్, బాబులు, ఎర్రోళ్ల యాదయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంపై అవగాహన సదస్సు



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 12): పోషణ ఆహారం పక్షోత్సవాలలో భాగంగా ఈ నెల 9వ తేదీ నుండి 23వ వరకు పౌష్టికాహారంపై గర్భిణీల కు, బాలింతలకు, కిశోర బాలికల అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్ నగర్ అంగన్వాడి కేంద్రం టీచర్ సంగీత ఆధ్వర్యంలో పౌష్టికాహారం పై అవగాహన సదస్సు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్ (ఐ సి డి ఎస్) సూపర్వైజర్ జ్ఞాన కుమారి హాజరై, ఆమె ప్రసంగించారు.... ఈ కార్యక్రమానికి బాలింతలకు గర్భిణీ స్త్రీలకు కిశోర బాలికలకు నెల పక్షంలో ఇలా కల్పించడం జరుగుతుందని తెలిపారు. జరిగిందని ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్ఞాన కుమారి తెలిపారు. అదేవిధంగా ప్రశాంతి నగర్ ఫేస్ 1 అంగన్వాడి ఒకటవ సెంటర్లో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సంగీత, హెల్పర్ శ్వేత, గర్భిణీలు,బాలింతలు,కిశోర బాలికలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ క్యాంపును ప్రారంభించిన సీఐ కాశీ విశ్వనాథ్




బాలాపూర్ మేజర్ న్యూస్ ( మార్చి 12): ఆధార్ ఎన్రోల్మెంట్ క్యాంపును మీర్పేట్ ఎస్ హెచ్ ఓ కాశి విశ్వనాథ్ ప్రారంభించారు. వికల్ప్ సెంటర్ ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ మీర్పేట్ పోలీస్ స్టేషన్. వారి సహకారం తో మంగళవారం ట్రాన్సజెండర్ కోసం ఆధార్ క్యాంపును ఆధార్ రిజినల్ సెంటర్ ముషీరాబాద్ వారిసే ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కాశివిశ్వనాథ్ తోపాటు ఎస్ ఐ సుధాకర్, ప్రజ్వాల స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ అహమ్మద్ అలీ, సీనియర్ ప్రాజెక్టు మేనేజర్లు శ్రీకాంత్, సంజీవులు, వికాల్ప్ సెంటర్ కోఆర్డినేటర్ సాయికుమార్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ లు హాజరై, ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ కాశి విశ్వనాథ్ మాట్లాడుతు... వికల్ప్ సెంటర్ అందించే సర్వీస్ యజమాన్యాన్ని అభినందించారు. ఈ క్యాంపు లో 110 మంది ట్రాన్సజెండర్స్ హాజరై ఆధార్ ఎన్రోల్మెంట్ మరియు ట్రాన్సజెండర్ సర్టిఫికెట్ కోసం అప్లికేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. ఎంప్లాయిమెంట్ కొరకు 10 అప్లికేషన్స్ మరియు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ బిజినెస్ కొరకు 07 అప్లికేషన్స్, వీరికి త్వరలోనే ఈ సర్వీసెస్ అందిచడం జరుగుతుందిని తెలిపారు. మిగతా ట్రాన్సజెండర్ ఇలాంటి సర్వీసెస్ కావాలి అంటే వికల్ప్ సెంటర్ ను సంప్రదించండి అని ఆయన చెప్పారు.

## సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలి

### కమిషనర్ బీ.శరత్‌చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 12) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ అభివృద్ధికి పన్నులు చెల్లించాలని కార్పోరేషన్ కమిషనర్ బీ.శరత్‌చంద్ర అన్నారు. మంగళవారం శివసాయినగర్ ఫేస్ 2 అసోసియేషన్ వారిని కలిసి పలు సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే కాలనీవాసులంతా ఇంటి పన్ను చెల్లించాలని వారిని కోరారు. వంద శాతం డోర్ టు డోర్ చెత్త సేకరించాలన్నారు. ఈ మేరకు ఆయన 13, 14, 15 లలో చెత్త సేకరణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వినయ్, జనరల్ సెక్రటరీ శ్రావణ్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బిల్ కలెక్టర్ చంద్రశేఖర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను...

# ఆక్రమిస్తే ఉపేక్షించం

**మొదటిపేజీ తరువాయి...** మా కలగూర గంప పేరుతో మాకు యూట్యూబ్ ఛానల్ కూడా ఉంది. ఐదు లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు. మా దగ్గరకు వస్తే తాట తీస్తామని స్థాని క మెజిస్ట్రేట్ అయినా తహశీల్దార్‌పైన దాడికి ప్రయత్నించాడు. నాలాను కబ్జా చేసి, ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణ నిర్మిస్తున్నారు. దీనికి పర్మిషన్ ఉందా.? కోట్ల విలు వైన ప్రభుత్వ భూమిని కబ్జా చేయడం సరైనది కాదని అడిగి

నందుకు రెవెన్యూ సిబ్బందిపై విరుచుకుపడ్డ వ్యక్తి... నన్నడ గడానికి నువ్వెవ్వడ్రా...? ఎక్కువ మాట్లాడితే చెప్పుతో కొడతా అంటూ అసభ్యకర పదజాలంతో దూషించా డు. రెవెన్యూ సిబ్బందితో పాటు కవరేజికి వెళ్లిన స్థానిక జర్నలి స్టులను సైతం బూతులు తిడుతూ నానా రబస సృష్టించారు. కబ్జాదారుల దౌర్జాన్యాన్ని తిప్పికొట్టిన అధికారులు ప్రభుత్వం భూమి చుట్టూ వేసిన అక్రమ నిర్మాణాన్ని నేలమట్టం చేశారు. ఈ కూల్చివేతలల్లో రెవెన్యూ ఇన్సిపెక్టర్ చంద్రమోహన్, సర్వేయర్ రవీందర్‌రెడ్డి పాల్గొనగా... స్థానిక చిల్కూరు గ్రామానికి చెందిన నాయకులు గోపాల్‌రెడ్డి, జయవంత్ తదితరులు ఉన్నారు.

# రైతులను మోసం చేసిన పార్టీ బీఆర్ఎస్

**-30 లక్షల ఎకరాలు ధరణిలో పెండింగ్ ఉన్నాయి -అధికారం కోల్పోయి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు -ప్రభుత్వం చెప్పినట్లుగానే ధరణి పెండింగ్ ధరఖాస్తులను పరిష్కారం చేస్తాం -ప్రచార కమిటీ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ ఏనుగు జంగారెడ్డి -విలేకరు సమావేశంలో బీఆర్ఎస్‌పై విరుచుకపడ్డ కాంగ్రెస్ నాయకులు**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 12): తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలను, రైతులను మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ ప్రచారకమిటీ ఎగ్జిక్యూటీవ్ మెంబర్, మాజీ జడ్పీఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి తీవ్రంగా విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ...2017 నుండి 2023 వరకు బీఆర్ఎస్ పార్టీ మోసం చేసిందని, 30 లక్షల ఎకరాల భూమిని ధరణి పోర్టల్లో పెండింగ్ పెట్టారని, దీనితో రైతులకు రైతు బందు రాలేదని, పంట ఋణాలు అందలేదని ఆరోపించారు. 10 సంవత్సరాలలో చేసింది ఏమి లేదని,అధికారం కోల్పోయి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని అన్నారు. మండలంలో ఇప్పటి వరకు 4 వేల పైగా ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం చెప్పినట్లుగా మార్చి 1 నుండి 9 వ తేది వరకు ధరణి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారని, గడువు ముగిసిన 17 వ తేది వరకు పొడిగించారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలలో చేయని పనులను,కాంగ్రెస్ ప్రభుత్వం 3 నెలల్లో చేసి చూపిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో 6 గ్యారెంటీ పథకాలను అమలు చేయాడానికి పూనుకున్నామని ఇప్పటికే మహాలక్ష్మీతో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 10 లక్షల ఆరోగ్య భీమా, 5 లక్షలతో గృహలక్ష్మి ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం,5 వందలకే గ్యాస్, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్లు ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు వడ్డీలేని ఋణాలు, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ఇంటికి ఒకరు చొప్పున 2500 రూపాయలు అందించడానికి ప్రభుత్వం పట్టుదలతో పని చేస్తుందన్నారు.రైతే రాజు అని ప్రకటించిన బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ఆరోపించారు. కాంగ్రెస్ హయంలో వచ్చిన రింగురోడ్డును అద్వానంగా అమ్ముకున్నారన్నారు. నిరుద్యో గులను,దళితులను, రైతులను మోసం చేసారని, అంబేద్కర్‌కు దండ వేయకుండా అగౌర పరిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెచ్చిన రైల్వేజోన్, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ తెచ్చారని వివరించారు. 40 వేల కోట్లు మిగులు ఉన్న తెలంగాణను 5 లక్షల కోట్లు అప్పుగా మిగిల్చారని అన్నారు. దేశంలో 50 లక్షల కోట్లుగా ఉన్న అప్పును బీజేపీ ప్రభుత్వం 150 లక్షల కోట్లు చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైనదని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 14 నుండి 15 లోక్ సభా స్థానాలు కైవసం చేసుకుంటుందని, కేంద్రంలో రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, మండల కోఆర్డనేటర్ ఎండి అప్జల్‌బేగ్, సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, గుండ్ర సుధాకర్‌రెడ్డి, చెంచు గణేష్, సౌడపు వెంకటేష్ గౌడ్,గంగుల సురేందర్‌రెడ్డి, ఎగ్గిడి గణేష్, గణేష్ నాయక్, వెంకటేష్, శ్రీశైలం, నర్సింహ, కె.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేను నాయకుడిని కాదు.. మీ సేవకుడుని

- పెద్దేముల్ మండలంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు
- రాజకీయ పార్టీలు అన్నాక చేరికలు తప్పవు
- పార్టీలో గ్రూపు రాజకీయాలకు తావులేదు
- బీజేపీ మోసపూరిత మాటలు నమ్మొద్దు
- చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని సీఎంకు కానుకగా ఇద్దాం
- త్వరలో గ్రామాల్లో ఇదిరమ్మ కమిటీలు
- నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇల్లు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

పెద్దెముల్, మేజర్‌న్యూస్ (మార్చి 12)ః పెద్దేముల్ మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్ తృత స్థాయి సమావేశం ఆ పార్టీ అద్యేక్షుడు కొండాపూర్ గోపాల్ అద్యేక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరుయ్యాడు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... నేను మీకు నాయకుడిని కాను సేవకుడిని అని, రాజకీయ పార్టీలు అన్నాక చేరికలు తప్పవని,గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు.బీజేపీ పార్టీ చెప్పే మోసపూరిత మాటలు నమ్మొద్దని, చేవెళ్ల పార్లమెంట్ స్థాన్నన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోని సీఎం రేవంత్ రెడ్డి కి కానుకగా ఇద్దామని పార్టీ శ్రేణులను కో రారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే రెండు హామీలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ది అని, ఇప్పటివరకు ఉచిత బస్సు ప్రయాణం జీరో టికెట్ తో 25 కోట్ల మహిళలు చేశారని. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల తో పెదలు వైద్యం చేయించు కునేలా, అంతే కాకుండా గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు గృహాలకు ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమం, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించే యోచన లో కాంగ్రెస్ ప్రభుత్వం



కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

ఉందని ఎమ్మెల్యే తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలను సహించేది లేదని, అలా ఒకవేళ ఉంటే అట్టి గ్రూపు రాజకీయాలను కూకటి వేళ్ళతో పెకిలించి వేస్తాను అని, నేను అట్టడుగు స్తాయి నుండి వొచ్చిన వాడినని తనకు వాటిపై అవగహన ఉందని ప్రజలకు తెలిపారు. పార్టీలో కొత్తగా చేరే వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీ లోకి స్వాగతం పలికారు. గ్రామాలలో కొత్త పాత అని బేషాజాలకు పోకుండా అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో జిల్లా పశు ఘానాభి వృద్ధి సంస్థ మాజీ చైర్మన్ గాజిపూర్ నారాయణ్ రెడ్డి, పెద్దేముల్ మండల్ బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ డి. వై. నర్సిములు, ఇందూర్ ప్రకాష్ కంద నెల్లి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, మంబాపూర్ ఎంపీటీసీ యాలటి శ్రీనివాస్, రుద్రారం అంజిల్ రెడ్డి, రాంచంద్రయ్య, ఇంకా పెద్దేముల్ గ్రామం నుంచి పెద్ద మొత్తమ్ లో బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు, కంద నెల్లి, మంబాపూర్,రుద్రారం, మదనంతా పూర్, ఇలా మండలం లోని వివిధ గ్రామాల నుండి సుమారు 300 మంది బి ఆర్ ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో పెద్దేముల్ జడ్పీటీసీ దారా సింగ్, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అడ్వకెట్ నల్ల ఎల్లారెడ్డి, ఉత్తమ్చంద్,తాండూరు కాంగ్రెస్ పార్టీ ం బ్లాక్ అధ్యక్షుడు లొంకా నర్సిములు, రియాజ్, పెద్దేముల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీణ్ కుమార్,డి. వై పెద్ద నర్సిములు,నాయకులు జితేందర్ రెడ్డి, మధు సుధన్ రెడ్డి,కొమ్ము గోపాల్ రెడ్డి, మంబాపూర్ నారాయణ్ రెడ్డి,రుద్రారం మహిపాల్ రెడ్డి ఆనంద్ చారీ, మాజీ ఎంపీటీసీ లు డాక్టర్ రమేష్, విద్యా సాగర్, రవిశంకర్, బంద్యయ్య, ఇందూర్ నరేందర్, గాజిపూర్ నసీర్,ఉప్పర మల్లేశం, బుజ్జమ్మ,ఎర్ర బాలప్ప గాజిపూర్ లాల్ రెడ్డి, జనగాం శివకుమార్, పెంటప్ప, గడ్డం మల్లప్ప, చాకలి నర్సిములు, బుల్ల లస్మప్ప తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న పార్టీ నాయకులు

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



ఉపాధ్యాయుల వేషధారణలో చిన్నారులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 12)ః కుల్కచర్ల మండల పరిధిలోని చెల్లాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఉపాధ్యాయుల వేషధారణ ధరించి తమకు కేటాయించిన తరగతి గదులను చక్కగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలుగా సాయి ప్రియ, జిల్లా కలెక్టర్‌గా పవన్ వ్యవహరించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు సమావేశం ఏర్పాటు చేసి చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవుల, ఉపాధ్యాయ బృందం దస్తయ్య, గౌరీ నాయుడు, తదితరులు ఉన్నారు.

## వాయిదా పడిన టెంకాయల వేలంపాట



వేలంపాటలో పాల్గొన్న ప్రజలు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 12)కుల్కచర్ల మండల పరిధిలోని బండ వెల్లిచెర్ల శివారులో కొలువైన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో టెంకాయల వేలంపాట నిర్వహించగా సరైన వేలం రాకపోవడంతో ఈనెల 18కి వాయిదా వేసినట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి సుధాకర్, ఆలయ చైర్మన్ నర్సమ్మ రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లలగూడ కార్యనిర్వాహనాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పాండు శర్మ, గ్రామాల ప్రజలు, తదితరులుపాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనుల ప్రారంభం

### బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి



సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చి 12)ః బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని 10వ డివిజన్ పరిధిలోని వెస్ట్ బాలాజీ హిల్స్ కాలనీలో సుమారు 21 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ బొమ్మక్ సుగుణా బాలయ్యతో కలిసి బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి సిసి రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ... కార్పొరేషన్ పరిధిలోని ప్రతి కాలనీకి మౌళిక సదుపాయం కల్పించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తూ,నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొంతారబోయిన మహేశ్వరీ కృపా సాగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గోన్నారు.

## కామ డాక్టర్ అహ్మద్‌పై కేసు నమోదు

*మొదటిపేజీ తరువాయి...*

ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి మంగళవారం సాయంత్రం తాండూరు సూర్య విలేకరి తో చెప్పారు. డాక్టర్ అహ్మద్ పై హత్యాచారం కేసు తోపాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇందుకు సంబంధించిన వివరాలను పూర్తిగా రాబట్టి వేగవంతంగా దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ వెల్లడించారు. హత్యాచారనికి పాల్పడిన ఆర్ఎంపి డాక్టర్ అహ్మద్ పరారులో ఉన్నాడని, త్వరలోనే ఆయనని పట్టుకొని అరెస్ట్ చేస్తామని డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి వెల్లడించారు. ఇది లావుండగా డాక్టర్ అహ్మద్ మంజులతో కలిసి నగ్న వీడియోలు తీసి వైరల్ చేయడంతో తాండూరు ప్రాంతంలో తీవ్ర సంచలనం కలిగించింది. ఈ కేసులో అధికార పార్టీకి చెందిన కొందరు నేతలు, మీడియా పేరు చెప్పుకొని కొందరు స్ట్రింగర్స్ డాక్టర్ దగ్గర పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు ప్రచారం ఉంది. ఎట్టకేలకు బాధితురాలు మంజుల తనకు జరిగిన అన్యాయం గురించి పూర్తి వివరాలతో కుడి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కూడా ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వేగవంతంగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇందుకుగాను తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డిని పలువురు అభినందిస్తున్నారు.

## ఎన్నికల నిర్వహణకు
# అన్నివిధాలా సన్నద్ధం కావాలి

నిర్వహణ అంశాలపై సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఓటరు నమోదు, మార్పులు-చేర్పులకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన, వాటి సత్వర పరిష్కారం, 18 - 19 వయస్సు కలిగిన యువతచే ఓటరు జాబితాలో పేర్లు నమోదు కోసం దరఖాస్తులు చేయించడం, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, మోడల్ పీ.ఎస్ ల ఏర్పాటు, మృతి చెందిన, వలస వెళ్లిన ఓటర్ల విషయంలో చేపట్టాల్సిన చర్యలు, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల సిబ్బంది నియామకం, వారికి శిక్షణ తరగతులు నిర్వహించడం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రాండమైజేషన్, భద్రతాపరమైన ఏర్పాట్లు తదితర అంశాలను సమీక్షిస్తూ, జిల్లా ఎన్నికల అధికారులకు మార్గనిర్దేశం చేశారు. గత ఎన్నికల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరిగిన పోలింగ్ కేంద్రాలను గుర్తించి, ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. సెక్టోరల్ అధికారులచే సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాను సేకరించాలని, వాటి వివరాలను సకాలంలో పంపించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని ఇప్పటికే నియమించినట్లయితే శనివారం మొదటి ర్యాండమైజేషన్ జరపాలన్నారు. ఈ.వీ.ఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను కూడా ఒకే రోజున, ఒకే సమయంలో అన్ని జిల్లాలలో చేపట్టాలని సూచించారు. ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం అందుబాటులో ఉండేలా చూడాలని, తమకు పోస్టల్ బ్యాలెట్ వసతి కల్పించలేదని ఏ ఒక్కరు కూడా ఫిర్యాదు చేసేందుకు ఆస్కారం కల్పించవద్దని హితవు పలికారు.

వీడియో కాన్ఫరెన్సు లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ... రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సమర్ధవంతమైన, స్పష్టమైన ఎలక్టోరల్ రోల్ ను తయారు చేయాలని, ఎన్నికల షెడ్యూల్ కు పెండింగ్లో ఉన్న ఫామ్స్ అన్నియు పూర్తి చేయాలనీ అన్నారు. పారదర్శకమైన ఎన్నికల జాబితా తయారు చేయాలని, ఓటర్ల జాబితాలో మార్పులు చేయడంలో జాగ్రత్త వహించాలని నోడల్ అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్ , ఆర్ డి ఓ విజయకుమారి, శ్రీనివాసులు ,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు శ్రినివాస్ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు స్థలాన్ని కబ్జా : కలెక్టర్‌కు ఫిర్యాదు

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 12):రోడ్డు స్థలంలో అక్రమంగా చేపట్టిన నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు బొక్కనిగుడ వాసులు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన బొక్క మాధవరెడ్డి రోడ్డు స్థలాన్ని కబ్జా చేసి గోడ నిర్మాణం చేపట్టారని ఫిర్యాదులో తెలిపారు. గతంలో ఇక్కడ ఇల్లు ఉండగా ఇల్లు మినహా ప్రహరీ గోడలు ఉన్న స్థలాన్ని కబ్జాకు పాల్పడ్డారని, దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని, సదరు నిర్మాణాన్ని తొలగించి స్థలాన్ని కాపాడాలని ఫిర్యాదులో కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో జంగమ్మ, పద్మ తదితరులు ఉన్నారు.

# నిజాయితీ, నిస్వార్ధంగా పనిచేసాము

▶▶ గ్రామాభివృద్ధిలో అహర్నిషలు కృషి చేసాం ▶▶ అబద్దపు ప్రచారాలు చేయడం దురుద్దేశ్యంతో చేసిన పని

▶▶ వైకుంఠదామంకు ప్రభుత్వం నిధులు సరిపోక నా వ్యక్తిగత నిధులు ఖర్చు చేసా ▶▶ పత్రిక ప్రకటనలో తెలిపిన మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి








కందుకూరు, మేజర్న్యూస్ ( మార్చి 12): గ్రామ అభివృద్ధికి గ్రామ పంచాయతీ పాలకవర్గం అహర్నిషలు కృషి చేసిందని, నిజాయితి, నిస్వార్ధంగా పని చేసామని కొత్తగూడ సర్పంచ్ సాధ మల్లారెడ్డి అన్నారు. మంగళవారం పత్రిక ప్రకటలో తెలుపుతూ.... కొత్తగూడ గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం చేసినట్లు సోమవారం కొన్ని వార్త పత్రికలలో ప్రకటించడం కొందరు వ్యక్తులు రాజకీయ దురుద్దేశ్యంతో చేస్తున్న ఆరోపణలు అర్ధరహితమన్నారు. గత పాలకమండలి 2019-24 ఐదు సంవత్సరాల కాలంలో ప్రభుత్వ భూమిలో నిర్మించిన వైకుంఠదామం వ్యక్తిగత పరపతికోసం కాకుండా ప్రభుత్వం నిర్ధేశించిన ప్రకారం పూర్తి చేయడానికి కృషి చేశామని మల్లారెడ్డి అన్నారు.

★వైకుంఠదామం నిర్మాణంకై ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 12 లక్షల 60 వేల రూపాయలు మంజూరు కావడం జరిగిందన్నారు. ప్రభుత్వ భూమి అయిన్పటికి రాళ్ళ ప్రదేశమని గ్రామ ప్రజలకు తెలుసు అని అన్నారు. అట్టి స్థలాన్ని చదును చేయడానికి జేసీబీ,ఇటాచ్ యంత్రాల ద్వారా రాళ్ళు తీయడం, మట్టి పోయడం లేవలింగ్‌కు రూ.5 లక్షల 50 వేల రూపాయలు ఖర్చు అయ్యాయని తెలిపారు. ప్రభుత్వం డెమో ప్రకారం కాకుండా విశాలమైన గదులు, ఆఫీస్ రూమ్,స్నానాల గదులు, వరండా, బర్నింగ్ ప్లాట్స్, బెడ్స్, నీటి వసతికి పైపులైన్ పనులలను పూర్తి చేయడానికి సుమారు రూ.25 లక్షల 50 వేల ఖర్చు చే సినట్లు వివరించారు. దీనితో ఎన్ఆర్ఈజీఎస్ నుండి 8 లక్షల 80 వేల రూపాయలు వచ్చాయని, గ్రామ పంచాయతీ నిధులు రూ.3 లక్షల 82 వేల రూపాయలు మాత్రమే వచ్చాయని తెలిపారు. ఇందులో 12 లక్షల 88 వేల రూపాయలు నా సొంత డబ్బులతో నిర్మాణం పూర్తి చేసామని తెలిపారు. బిల్లులు వచ్చే పరిస్థితి లేనందున మా నానమ్మ తాత జ్ఞాపకార్ధంగా శిలాఫలకం వేసినట్లు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన మైసారి రమేష్ విశ్రాంతి షెడ్డుకు నిర్మాణం కోసం 3 లక్షల రూపాయలు ఇచ్చారని, దానికి ప్రైవేట్ వ్యక్తులు ఇచ్చారని చెప్పడం అర్ధరహిత ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. వైకుంఠదామ నిర్మాణంలో ఏవైనా ఆధారాలు ఉంటే నిరూపించాలని సవాలు విసిరారు. మా పెద్దలపేర్లు పెట్టడం ఇబ్బంది కలిగితే నాకు రావల్సిన మొత్తం వస్తే గ్రామంలో చేపట్టిన నూతన దేవాలయానికి విరాళంగా ప్రకటిస్తానని పత్రిక ముఖంగా తెలుపుతున్నానని ప్రకటించాడు. వైకుంఠదామం నిర్మాణంలో మాజీ మంత్రి,స్థానిక ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అభినందించడం మీకు జీర్ణించుకోలేక పోవడం మీ అంతరాత్మకే వదిలేస్తున్నాని అన్నారు. గత ఐదు సంవత్సరాలు పాలకమండలి, గ్రామ ప్రజలు భాగస్వామ్యంతో ముందుకు సాగామని తెలిపారు. ఇప్పుడు ఆరోపణలు చేస్తున్న వారే ప్రతి అభివృద్ధి పనిలో అడ్డుతగులుతూ ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. నా నిజాయితీ పరిపాలన గ్రామ ప్రజలకు తెలుసని, ఇప్పటికైనా అభివృద్ధి విషయంలో భాగస్వామ్యం కావాలి కాని వ్యక్తిగత కక్షలతో సాధించది ఏమి లేదన్నారు. బీజేపీ పార్టీ సంస్కారం నేర్పిందని, అర్ధంలేని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని, మంచి పనికోసం ఎంతవరకైనా సిద్ధమని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తాళ్ల బాలేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## కవ్వగూడ మాజీ సర్పంచ్ రాజేందర్ చొరవతో రోడ్ల మరమ్మతులు



శంషాబాద్, మేజర్న్యూస్ (మార్చ్ 12) : శంషాబాద్ మండల పరిధిలోని కవ్వ గూడ గ్రామంలో గ్రామా నికి వెళ్లే దారి పూరక్తిగా ద్వంసమౌడంతో ప్రయా నికులకు నిత్యం ఇబ్బం దులు ఎదు కుం టున్నారు అధికారులకు విన్నవించిన స్పందించక పోవడంతో కవ్వగూడ మాజీ సర్పంచ్ మెట్టు రాజేందర్ స్పందించి మరమత్తులకు చర్యలు చేపట్టారు. ఈ పనులను మాజీ వార్డు సభ్యులు దేవేందర్ దగ్గరుండి పర్య వేక్షిస్తు పనులు చేపడు తున్నారు. ఇందుకు కవ్వ గూడ ప్రజలు కృతజ్ఞతలు తెలియ చేవారు.

## గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

**జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి**



కందుకూరు, మేజర్న్యూస్ ( మార్చి 12): గ్రామ అభివృద్ధిలో పార్టీలకతీతంగా భాగస్వామ్యం కావాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. మంగళవారం కందుకూరు మండలం గుమ్మడవెల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డును ఎంపీపీ మంద జ్యోతిపాండు, మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ... గ్రామాల అభివృద్దే దేశ అభివృద్ధి అని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఉండెల బాబురావు, ఎకుల మల్లేష్, గుయ్యని సామయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ ప్రభుత్వం అవినీతికి కొత్త మార్గం

▶▶ దేశ ప్రజలను మరొక్కసారి మోసం చేస్తున్న మోడీ ▶▶ సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా మేడిపల్లిలో స్టడీ సర్కిల్ సమావేశం ▶▶ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ



యాచారం మేజర్ న్యూస్ ( మార్చి12) ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలను మోసం చేయ డానికి అవినీతికి కొత్త మార్గం ఎంచుకున్నాడని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. మంగళవారం అనంతరం మండల పరిధిలో నక్కర్త మేడిపల్లి లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు స్టడీ సర్కిల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జాన్ వెస్లీ మాట్లాడుతూ.బిజెపి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక చట్టం 2017 ను సవరణ చేసి 2018లో కొత్త చట్టాన్ని తీసుకొచ్చి. ఎలక్షన్ కమిషన్ లెక్కల ప్రకారం 2018 నుండి ఇప్పటివరకు 30 విడతల్లో 28 వేల ఎన్నికల బాండ్లను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా () విక్రయించి.. వాటి విలువ సుమారు 16 వేల కోట్ల పైన నే ఉంటుందని తెలిపారు. అందులో బిజెపి పార్టీ కి 10122 కోట్ల రూపాయలు దండు కుందని ఇది అవినీతి కాదా అని ప్రశ్నించారు. బ్యాంకు కార్యకలాపాలన్నింటిని డిజిటలైజ్ చేసి ఎన్నికల బాండ్ల వివరాలను సుప్రీంకోర్టు మూడు వారాల గడువు ఇచ్చిన ఎన్నికల బాండ్ల వివరాలను పొందుపరిచి నేటికీ ఇవ్వలేకపోవటం ఆయన తప్పు పట్టారు. మోడీ ప్రభుత్వం తీసుకువస్తున్న ఒత్తిళ్ళ కారణంగానే జూన్ 30 వరకు గడువు కోరిందని. ఎన్నికల బాండ్ల వివరాలు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాడిగళ్ళ భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య,బోడ సామేల్, జగదీష్,జిల్లా కమిటీ సభ్యులు ఆలంపల్లి, నర్సింహా,జగన్, కిషన్, రవికుమార్,ఈ, నర్సింహా, శ్యాం సుందర్, గోరింకల నర్సింహ, పెరుమండ్ల అంజయ్య,మండల కమిటీ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, చందు నాయక్,ఎ, జంగయ్య,యం.జే, వినోద్ కుమార్, మల్లేష్,ఫిరాటి వెంకటయ్య, పెద్దయ్య, కావలి జగన్, లాజర్. తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీలో భగ్గుమన్న విభేదాలు

**- పోలీసుస్టేషన్‌కు ఎక్కిన రాజకీయం - పరస్పరం ఫిర్యాదు చేసిన నాయకులు**



గండిపేట్, మేజర్న్యూస్ (మార్చి 12) : రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీలో విభేదాలు భగ్గుమన్నాయి. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కేజీఎంఆర్ గార్డెన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో హిమాయత్‌సాగర్ మాజీ సర్పంచ్ ఆంజనేయులు ప్రసంగం వివాదాలకు తెరలేపింది. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి కొందరు కోవర్టులే ప్రధాన కారణమంటూ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఈ మేరకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆంజనేయులును ఎవరిని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశావంటూ ప్రశ్నించారు. ఈ విషయంలో ఇరువురి మధ్య మాటమాట పెరిగి వాగ్వాదం, దాడికి దారి తీసింది. ఇరువురి వాగ్వాదం రాజుకోవడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సర్ది చెప్పారు. ఈ నేపథ్యంలో ఇరువురు ఒకరిపై ఒకరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

# కలియుగ దైవంగా వెంకటేశ్వర స్వామి



నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణం

మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చి 12): కలియుగ దైవంగా కొలువబడే శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం అందరి సహాయ, సహకారంతో నిర్మాణం పూర్తికావొస్తోందని ఆలయ కమిటీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గుప్తా, ప్రధాన కార్యదర్శి తూంకుంట్ల శ్రీధర్ రెడ్డి లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఆధ్మాత్మిక వికాసానికి, భక్తి, విశ్వాసాల పెంపుకు దేవాలయాలు ఎంతో ఉపయోగపడతాయన్నది శాస్త్ర వచనంగా పేర్కొన్నారు .అంతే కాకుండా నేటి ఉరుకులు, పరుగుల యాంత్రిక జీవనానికి స్వాంతన చేకూర్చేందుకు, స్థిర చిత్తానికి, బుద్ధి వికాసానికి, మనః కల్మషాలను కడిగివేసేందుకు సైతం ఆలయాలు దోహపడతాయని అన్నారు.ఇదే సంకల్పంతో మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి పీ అండ్ టీ కాలనీలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్మాణానికి అంకురార్పణ చేశారు. అనుకున్నదే తడవుగా కాలనీ పెద్దలు దేవస్థానం సొసైటీ ప్రతినిధులు విజయ్



ఆలయ నూతన ముఖద్వారం

కుమార్ గుప్త, టి. శ్రీధర్ రెడ్డిల సారథ్యంలో నివాసితులంతా ఐక్యమై ఆలయ నిర్మాణానికి పూనుకున్నారు.. కొన్నాళ్ళ క్రితం వారి సంకల్పం కార్యరూపం దాల్చి శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి చేతులమీదుగా భూమిపూజతో ప్రారంభమైన పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు.కలియుగ ప్రత్యక్ష దైవంగా కొలువబడే శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్య, భవ్య ఆలయ నిర్మాణం సుమారు రూ.1.16 కోట్ల అంచనా వ్యయంతో స్థపతి వేంకటకృష్ణ పర్యవేక్షణలో రూపుదిద్దుకుంటున్న పనులు 80/ శాతం పూర్తయ్యాయి కాలనీవాసులు, పలువురు దాతలు సమకూర్చిన ధనంతో ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు.ఈ ఏడాది ఆగస్టు నెలకారులో దేవస్థానం నిర్మాణ పనులు పూర్తవుతాయని, అనంతరం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పెద్ద ఎత్తున కన్నుల పండువగా నిర్వహిస్తామని ఆలయ కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు.

**ఆధ్మాత్మిత దేవస్థానానికి శ్రీకారం : దేవస్థాన కమిటీ ప్రధాన కార్యదర్శి తూంకుంట్ల శ్రీధర్ రెడ్డి**




ఆధ్మాత్మిక వికాసం పెంపుకు కాలనీలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం అందరి సహాయ, సహకారం తో నిర్మాణం పూర్తికావొస్తోందని, మానవ జన్మ సార్ధకతకు ఆధ్మాత్మిక చింతన ఎంతైనా అవసరమని అన్నారు. దేవస్థానం రూపుదిద్దు కోవడంలో మాజీ మంత్రి మేడ్చల్ స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డితో పాటు పలువురు పెద్దలు, కాలనీవాసులు అందిన సహకారం మరవలేనిదని అన్నారు.

**మానసికొల్లాసానికి ఆలయాలు ఎంతగానో ఉపయోగ పడుతాయి : దేవస్థాన కమిటీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గుప్త**



మానసికొల్లాసానికి ఆలయాలు ఎంతగానో ఉపయోగ పడుతాయని దేవస్థాన కమిటీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గుప్తా అన్నారు. దేవాలయంలో నిర్వహించే క్రతువులు, యజ్ఞ యాగాదులతో మానసిక వికాసం ఏర్పడడమే గాకుండా సాత్విక గుణాలు అలవడతాయన్నారు. కాలనీలో దేవస్థానం నిర్మాణానికి పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ తూంకుంట్ల ప్రసన్న లక్ష్మి శ్రీధర్ రెడ్డిలు పూర్తి సహాయ, సహకారాలు అందించారని తెలిపారు.

# రంజాన్ మాసం సందర్భంగా పోలీసులు సహకరించాలి

## సీఐ శ్రీధర్‌రెడ్డికి వినతి పత్రం అందించిన ఎంఐఎం నాయకులు



సీఐ శ్రీధర్‌రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్కీ.గుల్షన్

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 12): ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం ఉపవాస దీక్షలు ప్రారంభం కావడంతో పోలీసులు సహకరించాలని ఎంఐఎం కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్కీ.గుల్షన్ కోరారు. మంగళవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి స్థానిక సర్కిల్ కార్యాలయంలో సీఐ శ్రీధర్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. సాయంత్రం వేళలో నమాజ్, ఉపవాస దీక్షల విరమణకు వెళ్లే సమయంలో పోలీసులు వాహనాలను ఆపరాదన్నారు. అదే విధంగా ఉపవాస దీక్షల సందర్భంగా రాత్రి వేళల్లో పాన్ డబ్బాలు, హోటళ్లకు రాత్రి 1 గంటల వరకు అనుమతించాలన్నారు. అనంతరం కొడంగల్ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీధర్‌రెడ్డిని వారు పూలమాలలు, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎండీ.సర్తాజ్ హుసేన్, సయ్యద్ ముస్తఫా, ఎండీ.అజహర్, ఎండీ.ఆమేర్ హుసేన్, ఎండీ.రహీం, ఎండీ.మహ మూద్, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్ టి. నర్సిములుకు ఘన సన్మానం

## సన్మానించిన పెద్దేముల్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎస్ నారాయన్ రెడ్డి

పెద్దెముల్, మేజర్‌న్యూస్ (మార్చి 12): వికారాబాద్ జిల్లా నూతన మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్ గా ఎంపికైన మంబాపూర్ టి. నర్సిములు ను పెద్దేముల్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎస్ నారాయన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నారాయన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరి ఆశీస్సులతో ఇంకా మునుముందు మరెన్నో పదవులు పొందాలని, అదేవిదంగా జిల్లా స్థాయి పోస్ట్ మన మంబాపూర్ వాసికి రావడం గర్వనీగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీ. రాధ కృష్ణ రెడ్డి, ఎండి మైపూస్, టి అంజిలయ్య, చాపల వెంకటయ్య, శివా రెడ్డి,పాండు,రాములు,రత్నం, ప్రేమ్,దస్తప్ప, లాలప్ప, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



నర్సిములను సన్మానిస్తున్న దృశ్యం

# విద్యార్థులకు బ్యాగ్స్, డ్రాయింగ్ కిట్స్ పంపిణీ



విద్యార్థులకు బ్యాగ్‌లు అందజేసిన దృశ్యం

దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 12): మోత్కూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ద్వార పాఠశాలలో ఉన్న 150 మంది విద్యార్థులకు బ్యాగ్స్ డ్రాయింగ్ కిట్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ... మారుమూల పాఠశాలకు ఇన్ఫోసిస్ బాగ్స్ ఇవ్వడం సంతోషకారం అన్నారు. ఈ సందర్భంగా ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సుధామూర్తి, సంస్థఉద్యోగులు ముత్యపు వంశీ లతోపాటు ఇందుకు కృషిచేసిన గ్రామ యువకులు కరణం శ్రీకాంత్ రావ్, కరణం క్రిష్ణకాంత్ గ్రామస్థులు, పాఠశాల యాజమాన్య కమిటి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జైరాం, వైస్ ఎంపీపీ గుర్మిట్కాల మల్లేశం, కరణం శ్రీకాంత్, సంపల్లి మల్లేషం, సంకటి శశిధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, చాకలి నందయ్య, పొరళ్ల ఆనంతయ్య, గొల్ల గోపాల కృష్ణ, జీడీ లింగయ్య, యాదయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

## పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 12): దోమ మండల పరిధిలోని బాస్ పల్లి గ్రామంలో మైస సైదయ్య అనారోగ్యంతో మృతి చెందారు. తన అనుచరుల ద్వారా మరణ వార్త తెలుసుకొని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అందుబాటులో లేనందున మాజీ సర్పంచ్ అనంతయ్య మృతుడి కుటుంబాన్ని పరామర్శించి 5000 ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులుపాలుగోన్నారు.

# నిరుపేద విద్యార్థినికి చేయూత

- **నిరుపేద విద్యార్థిని చదువుకు ఆర్థిక సహాయం**

**అందజేసిన పీర్జాదిగూడ నగర మేయర్‌జక్కా వెంకట్ రెడ్డి**



నిరుపేద విద్యార్థినికి చేయూతను అందజేస్తున్న మేయర్ జక్కా వెంకట్ రెడ్డి.

మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చి 12): ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద విద్యార్థినికి అండగా నిలిచి 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి. ఈ మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా కు చెందిన పేద విద్యార్థిని మనీష తల్లిదండ్రులు డి. వెంకటేష్ – పద్మ వారి కుటుంబ ఆర్థిక స్థోమత సరిగ్గా లేకపోవడంతో చదువును మధ్యలోనే ఆపేసారు. మనీషా తనకు నచ్చిన చిత్రలేఖనం, వాల్ పెయింటింగ్ లో మంచి ప్రావీణ్యత చూపేదుతుందటంతో మిత్రుల ద్వార విషయం తెలుసుకొన్న మేయర్ జక్క వెంకట్ రెడ్డి పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో విద్యార్థిని మనీషాకు రూ.50వేల ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. ఉన్నతమైన చదువులు చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా సహకరించిన మేయర్ వెంకట్ రెడ్డి కి, కార్పొరేటర్లకి స్థానిక నాయకులకు అండగా నిలిచిన వారికి మనీషా ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుభాష్ నాయక్,కౌడే పోచయ్య, ఎంపల్ల అనంత రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బైటింటి ఈశ్వర్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి,జావీద్ ఖాన్,ఆకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గోమాతలను రక్షించుకోవాలి

**-గోమాతలను అక్రమంగా కబేళాలకు తరలిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలి**





చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 12) : పశువులను అక్రమంగా కబేళాలకు తరలిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని విశ్వహిందూ పరిషత్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చేగూరి బోజిరెడ్డి, గోరక్షదళ్ రాష్ట్ర సభ్యులు గొంగుపల్లి రాఘవ్‌జి గోమాత అన్నారు. అక్రమంగా పశువులను కబేళాలకు తరలిస్తున్న (టీఎస్12డీ1133)వాహనాన్ని విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ నాయకులు మంగళవారం చేవెళ్లలో అడ్డుకుని సీఐ లక్ష్మారెడ్డికి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి కోకాపేట్ శ్రీకృష్ణ గోశాలకు పశువులను తరలించినట్లు సీఐ తెలిపారు. ఈసందర్భంగా చేగూరి భోజిరెడ్డి మాట్లాడుతూ.... మానవజాతికి ఆరోగ్యకరమైన పాలను అందించే తల్లిలాంటి గోమాతలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. ప్రతి రోజు రాత్రి వేళల్లో పశువులను తరలిస్తున్నారని, పోలీసులు చెక్ ఏర్పాటు చేసి వాటిని రక్షించాలన్నారు. మూగజీవాలను అక్రమంగా తరలిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రంగారెడ్డి జిల్లా ధర్మప్రసార్ చిల్కూరి శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా మాజీ భజరంగ్‌దళ్ అధ్యక్షులు మద్దెల సురేందర్, సాయిరాంరెడ్డి, అత్తెల్లి రవీందర్‌రెడ్డి, మహేష్ తదితరులు ఉన్నారు.

# వాచ్‌మెన్ ఇంట్లో చోరీ

**- 2 లక్షల 95 వేల నగదు... ఒక తులం బంగారం, డిగ్రీ సర్టిఫికెట్స్**

**- కన్నీరు మున్నీరుగా విలపించిన తల్లిదండ్రులు**





బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 12): నగరంలోని హస్తినాపురం ప్రధాన రహదారి పక్కన మంగళవారం తెల్లవారుజామున వాచ్మెన్ ఇంట్లో చోరీ.. మీర్పేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితురాలు వివరాల ప్రకారం వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం జూరాల గ్రామానికి చెందిన గుండాల పద్మ, హనుమంతు దంపతులు రెండు సంవత్సరాల క్రితం బతుకుతెరువు కోసం హైదరాబాదు కు వచ్చారు. నగరంలోని హస్తినాపురంలో, బిల్డర్ శ్రీనివాస్, మోహన్ దగ్గర వాచ్మెన్ గా పనిచేస్తున్నారు. మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు 2.95 లక్షలు నగదు ఒక తులం బంగారం, మొబైల్ ఫోను తో పాటు కూతురు డిగ్రీ సర్టిఫికెట్లు దోచుకుని వెళ్లారు. వీరికి అశోక్ అఖిల్ అని ఇద్దరు పిల్లలుఉన్నారు. వీరు డిగ్రీ చదువుతున్నారు వారికి సంబంధించిన సర్టిఫికెట్లు కూడా దుండగులు ఎత్తుకెళ్లారు. దీనిపై బాధితురాలు మీర్పేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కూతురు పెళ్లి కోసం కష్టపడి దాచుకున్న నగదు పోవడంతో, భార్యాభర్తలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మీర్పేట్ పోలీసులు సిసి పుటేజి పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

# మాడ్గుల మాజీ సర్పంచ్‌కు ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేతల పరామర్శ





మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 12): మాడ్గుల గ్రామపంచాయతి మాజీ సర్పంచ్ సూధిని సునితాకొండల్‌రెడ్డి గతకొన్ని రోజులనుండి అనారోగ్యంతో బాదపడుతూ హైద్రాబాద్ సాగర్‌కాంప్లెక్స్ సమీపంలో ఉన్న బ్యంగీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అదే విధంగా మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి తాజా మాజీ సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డిలు సోమవారం బ్యంగీ ఆసుపత్రికి చేరుకొని మాజీ సర్పంచ్‌ను పరామర్శించారు. అదే విధంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షులు , ఆమనగల్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ , బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాసాని గోపాల్‌రెడ్డిలు మంగళవారం బ్యంగీ ఆసుపత్రికి చేరుకొని మాజీ సర్పంచ్ ఆరోగ్యస్థితి గురించి కాంగ్రెస్ నేత సూధిని కొండల్‌రెడ్డి, ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించి సునితాకొండల్‌రెడ్డి త్వరగా కోలుకునేలా చూడాలని ఈ సందర్భంగా వారు వైద్యులను కోరారు.

## వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రిక అందజేత



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 12) : మండల పరిదిలోని దేవునిపడకల్ గ్రామంలో వెలసిన శ్రీదేవి భూదేవి విశ్వక్షేణుని సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 24వ తేది నుండి 31వ తేది వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలలో భాగంగా ఎద్దుల పందెం బహుమతుల దాత శ్రీ శతబ్ది టౌన్ షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి, జున్న సోలార్ చైర్మన్ శేఖర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం, సత్యం, జంగయ్య, లక్ష్మయ్య, యాదయ్య, శంకర్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 12) : మండల పరిదిలోని మెదక్ పల్లి యుపిఎస్ పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. హెచ్ఎంగా శృతి, డీఈవోగా అక్షయ, ఎంఈఓ నందిని, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సుష్మతో పాటు 12 మంది ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి మాజి చైర్మన్ పర్వతాలు, కోచి ఆప్షన్ సభ్యులు విష్ణు గౌడ్, దరువుల శంకర్, ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి, విక్రమ్ కుమార్ రెడ్డి, శోభారాణి లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జైశ్రీరామ్ సేవా సమితి సభ్యులు నాయకులు





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 12) : మండల పరిదిలోని చౌదర్పల్లి గ్రామానికి చెందిన వడ్డే మార్ల ప్రభు మంగళవారం తెల్లవారుజామున అకస్మాత్తుగా మృతి చెందడం జరిగింది. అతి చిన్న వయసులో ప్రభు మృతి చెందడం వలన ప్రభు కుటుంబం తీవ్రమైన ఆవేదనకు గురయ్యారు. ప్రభు మృతితో గ్రామ ప్రజలంతా కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభు మృతి విషయం తెలుసుకున్న జైశ్రీరామ్ సేవా సమితి సభ్యులు బాధిత కుటుంబాన్ని ఓదార్చి తమ వంతు సహకారంగా 2వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఏమి రెడ్డి భగవాన్ రెడ్డి 3వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం చేయడం జరిగింది. అదేవిధంగా మాజీ సర్పంచ్ చంద్రయ్య 2వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జై శ్రీరామ్ సేవా సమితి సభ్యులు వడ్లం సత్యం చారి, మల్లేష్ కూరాకుల, రాఘవేందర్, రమేష్, శ్రీను, గణేష్, రాములు, చంద్రయ్య, శ్రీశైలం, రవి కిరణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాల మైసయ్య, శ్రీను, నరేందర్ రెడ్డి, జాజల నరేష్ , దుడ్డు మల్లయ్య, స్కూల్ చైర్మన్ మల్లయ్య, భద్రాచలం, మల్లేష్, శ్రీశైలం, రాములు, రాఘవేందర్, సత్యం, ప్రసాద్, విజయ్, గణేష్, శ్రీను పాల్గొన్నారు.

## అమిత్ షా కార్యక్రమంలో పాల్గొన్న బిఎంసి, బిజెపి నాయకులు



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 12): నగరంలో జరిగిన విజయ సంకల్ప సమ్మేళన బూతు స్థాయి అధ్యక్షులు ఆ పై స్థాయి నాయకుల సమావేశానికి అమిత్ షా రాగా మహేశ్వరం నియో జకవర్గంలోని బడంగ్పేట్, మీర్పేట్ కార్పొరేషన్ల నుండి భారతీయ జనతా పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి, బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి హైదరాబాదు ఎంపీ అభ్యర్థి మాధవి లత, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి, మహేశ్వర నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్, బి ఎం సి, ఎం ఎం సి కార్యకర్తలు అభిమానులు యువకులు బూతు స్థాయి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధిక లోడ్ ట్యాంకర్లపై జరిమాన విధింపు

## ఎస్సై విట్టల్ రెడ్డి, ఆర్టిఏ శ్రీలక్ష్మి



ట్యాంకర్లను అదుపులోకి తీసుకున్న పోలీస్‌లు

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (మార్చి 12)ః పరిమితికి మించి వాహనాలలో లోడ్ తీసుకెళ్తే చట్టపరమైన చర్యలు తప్పవని, కరణ్‌కోట్ ఎస్ఐ విట్టల్ రెడ్డి అన్నారు. వాహనాల తనిఖీలో భాగంగా, 8 అధిక లోడు ట్యాంకర్లను ఎస్ఐ విఠల్ రెడ్డి పోలీసు సిబ్బందితోకలిసి తనిఖీ చేసి వాటిని స్వాధీనం చేసుకొని ఆర్టీఏ అధికారి శ్రీలక్ష్మి కి అప్పగించినట్లు తెలిపారు. దీంతో ఆర్టీఏ అధిక లోడుతో ఉన్న వాహనాలకు, ఒక టన్నుకు 2, వేల చొప్పున ఒక లారీలో పరిమితికి మించి ఎంత ఎక్కువ టన్నులు ఉంటే టన్నులకు సంబంధించి జరిమానా మొత్తం 8 ట్యాంకర్లకు విధించడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... అధిక లోడుతో రోడ్లన్నీ గుంతల మయంగా తయారవుతున్నాయని దీంతో రోడ్ల గుండా తిరిగే ప్రయాణికులకు ఇబ్బంది కలగడం వల్ల ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పరిమితికి సరిపడా లోడును తరలించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదన్నారు. వాహనాలు నడిపేటప్పుడు లోడుతోపాటు డ్రైవర్ లైసెన్స్ అనుమతి పత్రాలు వాహనాల పత్రాలు కచ్చితంగా చూపించాలన్నారు. లారీ డ్రైవర్లకు, ఆర్టీఏ అధికారి కూడా, వాహనాల్లో,అధిక లోడు, తో మూడుసార్లు పట్టుబడ్డట్లయితే, అలాంటి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

# ఆశ వర్కర్ల పెండింగ్ డబ్బులు తక్షణమే చెల్లించాలి

## ఆశా యూనియన్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 12)ః ఆశ వర్కర్ లకు 2022, 2023 సం.ల లెప్రసీ సర్వే పెండింగ్ డబ్బులు తక్షణమే చెల్లించాలని మేడ్చల్ జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళ వారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లోని వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.రఘు నాథ స్వామిని జిల్లా కార్యదర్శి రేవతి కళ్యాణి ఆశాలతో కలిసి వినతిపత్రం సమర్పించారు. లెప్రసీ ఎల్‌సీడీ సర్వేలో వస్తున్న ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రతి నెలా రెండో తేదీన పారితోషికాలు చెల్లించే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు.మార్చి 11 నుంచే లెప్రసీ సర్వే చేయాలని చెబుతున్న అధికారులు దానికి సంబంధించిన మెటీరియల్, సర్వే ఫామ్స్ ఆశాలే డబ్బులు పెట్టి కొనుక్కోవాలని చెప్పడం అన్యాయమని పేర్కొన్నారు. మగవారిని చెక్ చేసేందుకు సర్వేలో మేల్ వర్కర్ ను పెట్టుకోవాలా? వద్దా? అనే దానిపై స్పష్టత ఇవ్వలేదని చెప్పారు. 2022, 2023 సంవత్సరాల్లో లెప్రసీ సర్వేకు సంబంధించి జిల్లాల అధికారులు డబ్బులు చెల్లించలేదని తెలిపారు.

అవి చెల్లించకుండా మళ్లీ సర్వే చేయాలనడం సరికాదనీ, ఆ డబ్బులను తక్షణే చెల్లించాలని డిమాండ్ చేశారు. సర్వే ఫామ్స్ అందజేయాలనీ, సర్వే పని గంటలను కూడా మార్చాలని సూచించారు. ఎల్‌సీడీ ఆన్‌లైన్ సర్వే ఆశాలతో చేయించకూడదని,ఆశ కార్యకర్త విధులను మాత్రమే ఆశలతో చేయించాలని, నిర్దిష్టంగా మార్గదర్శకాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాధ, జిల్లా కమిటీ నాయకురాలు మంగ, లలిత, కవిత, ఆశా, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఎఎన్ఎంలకు జీతాలు ఇవ్వాలి



వికారాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 12)ః

ఎఎన్ఎంలకు 4 నెలల జీతాలు ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించి, రెగ్యులర్ వేతనాలు ఇవ్వాలని సీఐటియు జిల్లా అధ్యక్షులు మహిపాల్ తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి అట్టెండర్‌కు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా యునైటెడ్ మెడికల్ , ఎంప్లాయిస్ యూనియన్ ఎఎన్ఎం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లీలావతి లలిత వెంకటమ్మ రజియా సుహాసిని లు మాట్లాడుతూ...

గత 4 నెలల వేతనాలు ఇవ్వాలని ఆ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని ప్రమాద బీమా హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని పని భారం తగ్గించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఇందులో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ పెంచి రెగ్యులర్ వేదలని ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ నేడు రాష్ట్ర రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ క్యాంపు కార్యాలయం వికారాబాద్ లో ఆఫీసులో మెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్, యూనియన్ నాయకులు సుహాసిని, వెంకటమ్మ, రజియా బేగం, భారతి కర్ణశీల్, చంద్రకసుజాత, రాములమ్మ, సులోచన, శ్రీలత, జగదీశ్వరి, లక్ష్మి, రజియా పుష్పత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ శరత్ చంద్ర జన్మదిన వేడుకలు



జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

యాలాల్, మేజర్‌న్యూస్ (మార్చి 12)ః

యాలాల మండలం బీసీ సంఘం అధ్యక్షులు చెన్నారం లక్ష్మణ్ చారి ఆధ్వర్యంలో తాండూరు ఆదిత్య ఆసుపత్రి అధినేత డాక్టర్ శరత్ చంద్ర వారి నివాసంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ చారి మాట్లాడుతూ ఎన్నో ఉన్నత చదువులు చదివి తన సేవను వైద్యరంగం కోసం తను పుట్టిన తాండూరు గడ్డ నిరుపేద ప్రజల కోసం సేవలు అందిస్తూ ప్రజల మన్ననాలు పొందుతూ మెరుగైనటువంటి వైద్యాన్ని అందించాలనే ఉద్దేశంతో ఆదిత్య ఆసుపత్రిని స్థాపించి ఎంతోమందికి నీడనిస్తు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులుగా నిలుస్తూ మా అందరి డాక్టర్ గా పేరుగాంచిన శరత్ చంద్ర కుమార్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలునిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఇలాంటి సేవలను నిరంతరము ప్రజలకు అందిస్తూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బంటు వేణుగోపాల్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అల్లపూర్ శ్రీకాంత్ యాలాల మండల బీసీ సంఘం అధ్యక్షులు చెన్నారం లక్ష్మణ చారి, చంగేస్పూర్ హనుమాన్ టెంపుల్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, యాలాల మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గాజుల మనన్, నియోజకవర్గ యువ నాయకులు కళాల్ చంద్రశేఖర్ గౌడ్, సత్యనారాయణ రెడ్డి, చెరువు సురేష్, ప్రకాష్ గౌడ్ ,ఎన్ఎస్ యుఐ నాయకులు ప్రేమ్ కుమార్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (మార్చి 12)ః ప్రైవేట్ పాఠశాలలో కన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలను సాధించాలని సిటీ కేబుల్ ఎండి (బాబన్న ) వైస్ ఎంపీపీ స్వరూప వెంకట్రాం రెడ్డి, మాజీ గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి పండరి అన్నారు. మంగళవారం తాండూర్ మండలంలోని మల్కాపూర్ ఎంపీపీస్ పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగప్ప ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా ముందుండాలన్నారు. ఈ విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు,నృత్యాలు ఎంతోఆకట్టుకున్నాయి. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్‌సి చైర్మన్ రవీందర్ గౌడ్, ఎంఈఓ వెంకటయ్య గౌడ్, పండరి, వివి రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 12): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండలంలోని ఆలేడ్, హస్నాబాద్ గ్రామాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ కొడంగల్ ఏడీఈ నవీన్‌కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ రహదారిలో రోడ్డు క్రాసింగ్ 11 కేవీ విద్యుత్ లైన్ షిఫ్టింగ్ మరమ్మతుల కారణంగా ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## విజయ సంకల్ప బూతు సమ్మేళనానికి

# తరలిన బిజెపి శ్రేణులు



ఎల్బీ స్టేడియంకు తరలి వెళ్తున్న బిజెపి శ్రేణులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 12)ః

హైదరాబాద్ పట్టణంలోని ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న విజయ సంకల్ప బూతు సమ్మేళనానికి కుల్కచర్ల మండల బిజెపి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. విజయ సంకల్ప సభకు తరలి వెళ్తున్న వాహనాలను జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ్యనీ శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విజయ సంకల్ప బూత్ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిషా హాజరవుతున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు జెమిని సురేష్, యువ మోర్చా మండల అధ్యక్షులు గడుసు మహిపాల్, ప్రవీణ్, మారుతి, తిరుమల వెంకటేష్, మహేష్, మండల ట్రెజరర్ కొండ ఆంజనేయులు, కొండ గోపాల్, ఘనపూర్ రాజశేఖర్ గౌడ్, ఇప్పాయిపల్లి మెరుగు రాజయ్య, వెన్నచెడు రాజు, వెంకటేష్, ధనుంజయ్, వెన్నచెడు రాములు, అనంతసాగర్ పోశయ్య, పోమాల నరేష్, బీరయ్య, మొగులయ్య, శివ తదితరులు ఉన్నారు.

# అవిశ్వాసం వీగిపోవడంతో... ఎంఎంసి మేయర్ పీఠం సొంతం

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి ఆశీస్సులు పొందిన మేయర్ ఎం దుర్గా



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 12): మొన్న జరిగిన అవిశ్వాసం తీర్మానం వీగిపోయిన సందర్భంగా మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలిసి ఆశీర్వాదం పొంది, మళ్లీ మేయర్ పీఠం సొంతం చేసుకున్న ఎం దుర్గా. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం జరిగిన అవిశ్వాస తీర్మానం విగిపోయిన సందర్భంగా పలువురు కార్పొరేటర్లతో పాటు మాజీ మంత్రి నియోజకవర్గ శాసన సభ్యురాలు పట్లోళ సబితా ఇంద్రారెడ్డి ఆశీర్వాదం పొంది, పలువురు కార్పొరేటర్ల మద్దతుతో మేయర్ పీఠం సొంతం చేసుకున్న ముడావత్ దుర్గా దీప్లాల్ చౌహన్. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వేరే పార్టీ వశం కాకుండా, బి ఆర్ ఎస్ బలనిరూపణలో మద్దతు ఉందని నిరూపించుకొని మేయర్ పీఠం సొంతం చేసుకున్నామన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్ మంగళవారం మర్యాదపూర్వకంగా తెలంగాణ రాష్ట్ర మాజీ విద్యాశాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆశీస్సులు తీసుకున్నారు. గతంలో మంత్రి అన్ని విధాల కార్పొరేషన్ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుని నిధులను సమకూర్చినందున ఈరోజు కార్పొరేటర్లు తనకు మద్దతు తెలిపారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేటర్లు సిద్దాల పద్మ అంజయ్య, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, ధనలక్ష్మి రాజకుమార్, బొక్క రాజేందర్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, రేఖ లక్ష్మణ్ ముదిరాజ్, మీర్పేట్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జటావత్ శ్రీనివాస్ నాయక్, గోపి యాదవ్, 28వ డివిజన్ అధ్యక్షుడు బలరామకృష్ణ, కార్యకర్తలు అభిమానులు యువకులు తదితరులుఉన్నారు.



# వరి పంటను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్



దోమ, మేజర్న్యూస్ (మార్చి 12)ః దోమ మండల కేంద్రంలో మంగళవారం నాడు జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ దోమ గ్రామంలో యాసంగి వరి పంటలను సందర్శించారు. యాసంగి వరిలో జింక్ దాతులోపం ఎక్కువగా ఉంటుంది కావున (చిలాటడ్ జింక్ ), (ఫార్ములా -6)మందును స్ప్రే చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కావ్య, కొల్లూరు రాజేందర్ రెడ్డి, రైతులుతదితరులు పాల్గొన్నారు.

## యాచారంలో పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

- 9 మంది పేకాట రాయుళ్ల అరెస్టు
- 70 వేల నగదు. సెల్ ఫోన్లు స్వాధీనం
- యాచారం సీఐ శంకర్ కుమార్



యాచారం మేజర్ న్యూస్ ( మార్చి 12): యాచారం మండల కేంద్రంలో పేకాట స్థావరంపై ఎస్ఓటి పోలీసులు దాడులు నిర్వహించారు. మంగళవారం అనంతరం యాచారం సీఐ శంకర్ కుమార్ వివరాల ప్రకారం... మండల కేంద్రంలోని సాయి శరణం ఫంక్షన్ హాల్ వెనకాల కోళ్లపరములు పేకాట ఆడుతున్న వారిని పక్క సమాచారంతోనే అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో దుద్యాల మహేష్( 43) తుర్కయంజాల్ గుర్రం రంజిత్ రెడ్డి (33 )మొండి గౌరెల్లి ముత్యాల రాజు( 39 )ఇబ్రహీంపట్నం పప్పుల శ్రీనాథ్ (28 )మేడిపల్లి పంది మైసయ్య( 46 )చర్ల పటేల్ గూడా ముదిరెడ్డి కొండల్ రెడ్డి (47) యాచారం జక్క కరుణాకర్ రెడ్డి( 47 )ఇబ్రహీంపట్నం కొమ్మినేని నారాయణ( 40) యాచారం కులన్ శివారెడ్డి (27 ) వీరందరిని పేకాట ఆడుతున్నంగా పక్క సమాచారంతోనే ఎస్ఓటి పోలీసులు పట్టుకొని 70 వేలు నగదు. 9 మంది. సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని యాచారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం కావాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 12)ః రాబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని, భారత ఎన్నికల సంఘం ద్వారా ఏ క్షణంలోనైనా షెడ్యూల్ వెలువడే అవకాశం ఉన్నందున ఎన్నికల నిర్వహణ కోసం అన్ని విధాలుగా సన్నద్ధమై ఉండాలని, ఎన్నికల ఏర్పాట్లను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సూచించారు. కలెక్టర్లు, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఓటరు నమోదు, మార్పులు - చేర్పులకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన, వాటి సత్వర పరిష్కారం, 18 -19 వయస్సు కలిగిన యువతచే ఓటరు జాబితాలో పేర్లు నమోదు కోసం దరఖాస్తులు చేయించడం, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, మోడల్ పీ.ఎస్‌ల ఏర్పాటు, మృతి చెందిన, వలస వెళ్లిన ఓటర్ల విషయంలో చేపట్టాల్సిన చర్యలు, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల సిబ్బంది నియామకం, వారికి శిక్షణ తరగతులు నిర్వహించడం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రాండమైజేషన్, భద్రతాపరమైన ఏర్పాట్లు తదితర అంశాలను సమీక్షిస్తూ, జిల్లా ఎన్నికల అధికారులకు మార్గనిర్దేశం చేశారు. గత ఎన్నికల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరిగిన పోలింగ్ కేంద్రాలను గుర్తించి, ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. సెక్టోరల్ అధికారులచే సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాను సేకరించాలని, వాటి వివరాలను సకాలంలో పంపించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని ఇప్పటికే నియమించినట్లైతే శనివారం మొదటి ర్యాండమైజేషన్ జరపాలని, ఈ.వీ.ఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను కూడా ఒకే రోజున, ఒకే సమయంలో అన్ని జిల్లాలలో చేపట్టాలని సూచించారు. ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం అందుబాటులో ఉండేలా చూడాలని, తమకు పోస్టల్ బ్యాలెట్ వసతి కల్పించలేదని ఏ ఒక్కరు కూడా ఫిర్యాదు చేసేందుకు ఆస్కారం కల్పించవద్దని హితవు పలికారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు విజేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు అల్పాహా ర పంపిణీ



మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 12)ః మణికొండ మున్సిపల్‌లోని ప్రభుత్వ పాఠశాల యందు సమయానంతర సాయంత్రపు అదనపు తరగతులకు హాజరయ్యే పదవ తరగతి విద్యార్థులకు సోమవారం మిఠాయి లడ్డూ, సమోసాలను శ్రీజా హోం ఫుడ్స్ అదినేత వాసిరెడ్డి శివాజి యొక్క అమ్మాయి శ్రీజా పుట్టిన రోజు సందర్భంగా గోల్డెన్ ఓరియల్ అపార్ట్‌మెంట్ వరిష్ట నాగరికుల సంఘ సభ్యులు అల్పాహార పంపిణీ వీఆర్ఫర్‌యు సహయోగ్ చారిటబుల్ ట్రస్టు మెనేజింగ్ ట్రస్టు అందె లక్ష్మణరావు ఆద్వర్యంలో పంపిణీ చేశారు.

# 18న డిటిసిలోని పాత వస్తువుల వేలం పాట

## జిల్లా ఎస్పీ కోటి రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 12)ః ఈ నెల 18 న వికారాబాద్ జిల్లాలోని పోలీస్ శిక్షణ కేంద్రం లో పనికిరాని, పాత, చెడిపోయిన, సర్వీస్ అయిపోయిన వస్తువులను పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ ఆధ్వర్యంలో వేలంపాట వేయడం జరుగుతుందనీ జిల్లా ఎస్పీ కోటి రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.కావున ఎవరైనా ఇట్టి వేలంపాటలో పాల్గొనాలనుకొనేవారు 18 న ఉదయం 10.30 గంటలకు జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం (డి టి సి)లో హాజరు అయ్యి ఇట్టి వేలంపాటలో పాల్గొనాలని ఆయన తెలిపారు.ఏదైనా సమాచారం కొరకు సంప్రదించుటకు జిల్లా అదనపు ఎస్పీ యు. రవీందర్ రెడ్డి, సెల్ నెంబర్ 8712670012 నెంబర్ కు గాని లేదా ఏఆర్ డీఎస్పీ వీరేషం సెల్ నెంబర్ 8712670019 కు ,ఆర్ఐ అంజాత్ పాషా సెల్ నెంబర్ 8712670028 కు సంప్రదించాలని తెలిపారు.

## భర్త వేధింపులతో

# భార్య ఆత్మహత్య



ధారూర్, మేజర్ న్యూస్ (మార్చి 12)ః భర్త వేధింపులు భరించలేక భార్య పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ సంఘటనకు సంబంధించితెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మండల పరిధిలోని గట్టేపల్లి గ్రామానికి చెందిన బేగరి శివకుమార్ కు యాలాల్ మండలం పగిడియాల్ గ్రామం కు చెందిన బేగారీ తుల్జమ్మ (32) 2015 లో శివకుమార్ తో వివాహం జరిగింది. శివకుమార్ మద్యానికి బానిసై ప్రతిరోజు భార్యను నానా బూతు మాటలు తిడుతూ మానసిక సంక్షోభానికి గురి చేస్తూ ఉండేవాడు.ఈ నెల 10 న ఆమె చీమల మందు త్రాగడంతో భర్త చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ఉస్మానియా హాస్పిటల్ కు తరలించగా మంగళవారం ఉదయం రెండు గంటల సమయంలో చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి అక్క బేగరి యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద అన్నదానం



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చు12): శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద ఘనంగా అన్నదానం జరిగింది. మంగళవారం మండల కేంద్రం శామీర్‌పేటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శామీర్‌పేటకు చెందిన కీ.శే. గుల్యగారి లక్ష్మి- కీ.శే. వెంకట స్వామి గౌడ్, కీ.శే. దుర్గం నరసింహ గౌడ్ జ్ఞాపకార్థం గుల్యగారి ఆంజనేయులు గౌడ్- సక్కుబాయి దంపతులు వారి కుటుంబ సభ్యులు, పుస్కె లక్ష్మి- దామోదర్ దంపతులు, బత్తిని కృ్ఎష్ణ గౌడ్- ఊర్మిళ దంపతులు, బండి వెంకటేష్ గౌడ్- రవళి దంపతులు, బండి మిన్ని గౌడ్ కుటుంబ సభ్యులు, గ్యారల శ్రీకాంత్ గౌడ్- వరలక్ష్మి దంపతులు, బత్తిని నంద స్వామి గౌడ్ మంజుల దంపతులు, యాదాద్రి భువనగిరికి చెందిన నీలం సాత్విక గౌడ్, అలియాబాద్ కు చెందిన ఎగుమామిడి రజనీకాంత్ రెడ్డి, మానస దంపతులు, అల్వాల్ కు చెందిన కూతురు నరేష్- అంజలి దంపతులు, పశ్చిమగోదావరి వాస్తవ్యులు వర్ధినేడి రంగయ్య- లక్ష్మి దంపతుల సహకారంతో అలాగే ఆలయ కమిటీ తరపున అన్నదానం చేశారు. ఉమ్మడి శామీర్‌పేట మండలంకు చెందిన భక్తులు, రాజీవ్ రహదారిపై వెళ్లే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.



## షామిర్ పేట సిఐకి శుభాకాంక్షలు



షామిర్ పేట,మేజర్ న్యూస్:షామిర్ పేట సిఐగా పనిచేస్తున్న సుదీర్ కుమార్ సాధారణ ఎన్నికల బదిలీలలో భాగంగా మాదాపూర్ ట్రాఫిక్ సిఐగా బదిలీ అయ్యారు. వారి స్థానంలో నూతన సిఐగా శ్రీనాథ్ నియమితులై, పదవి బాధ్యతలు చేపట్టారు. వీరిని మంగళవారం మేడ్చల్ జిల్లా రాజీవ్ పంచాయతీ రాజ్ సంఘటన్ అధ్యక్షుడు వేణు గోపాల్ రావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.వీరితో పాటు ఎంసి పల్లి మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు గుర్రం బస్వారెడ్డి,ఉద్ధమర్రి గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెంకటేష్, కోశాధికారి మర్యాల వీరేశం గుప్త,మండల యువజన సంఘం అధ్యక్షుడు వైద్య నాథ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## మంచినీటి పైప్ లైన్ కోసం స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ రూ.15 లక్షలు మంజూరు

### నిధుల మంజూరిపై హర్షం వ్యక్తం చేసిన కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (మార్చి, 12):మంచినీటి పైప్ లైన్ కోసం నిధులు మంజూరు చేయడం పట్ల ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మూడో వార్డు కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వేసవి దృ్ఎష్ట్యా నీటి ఎద్దడి తలెత్తకుండా ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఎఫ్ సి నగర్ ఒకటి, రెండు, మూడు వార్డుల్లో మంచినీటి పైప్ లైన్ కోసం స్పెషల్ డెవలప్మెంట్ నిధులు రూ. 15 లక్షలను మంజూరు చేయాలని కోరుతూ మూడవ వార్డు కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి గత నెలలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇన్ చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ను కలిసి వినతి పత్రం అందజేయగా, కౌన్సిలర్ విజ్ఞప్తితో నిధులు మంజూరి కాగా ఆ పత్రాన్ని సంగీత ప్రభాకర్ రెడ్డికి వజ్రేష్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా సంగీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వార్డుల అభివృ్ఎద్ధికి తన వంతు కృ్ఎషి చేస్తున్నట్టు తెలిపారు. తన విజ్ఞప్తిని మన్నించి నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం, మంత్రులకు, జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, వజ్రేష్ యాదవ్, ఇతర కాంగ్రెస్ నాయకులకు ఆమె కృ్ఎతజ్ఞతలు తెలియజేశారు.

## ఐదువేలకోట్లతో మున్నూరుకాపు కార్పోరేషన ఏర్పాటు చేయాలి





శంషాబాద్, మేజర్‌న్యూస్ (మార్చ్ 12) : తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘాల ఆద్వర్యంలో మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పోరేషన్ సాధనకై నడుం బిగించాలని శంషాబాద్‌లో మున్నూరు కాపు సంఘాలు పత్రికా సమావేశం నిరవహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు బండి సంజయ్ పటేల్, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ బుక్క వేణుగోపాల్, ఎండీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల రవి పటేల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రిజశేకర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గాదె రాజశేకర్ పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రవణ్ పటేల్ ముఏఖ్యఅతిధిలుగా పాల్గొని ఈసందర్బంగా అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతు... తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు సామాజిక వర్గం ప్రభూత్వపరంగా ఎలాంటి లబ్ది పొందకుండ వెనుకపడింది గత ప్రభూత్వాలు అన్ని కులాలకు సరియైన ఆర్ధిక సహాయాన్ని అందించి ఆదుకున్నారు కాని మున్నూరు కాపులకు ఎలాంటి సహాయాన్ని అందించలేదన్నారు. రాష్ట జనాభాలో 18 శాతం వున్న మున్నూరు కాపులు ప్రభూత్వ ఫలాలకు నోచుకోలేక ఎందో పేదరికంతో అధోగతి పాలౌతున్నారన్నారు. రాష్ట్ర ప్రభూత్వం వెంటనే ఐదువేల కోట్ల రూపాయల నిధులతో మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయా లని డిమాండ్ చేశారు. కార్పోరేషన్ ఏర్పటు కోసం మున్నూరుకాపులు సంఘటి తమై పోరాడతామని డిమాండ్ చేశారు.

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాపుల ను ఓటు బ్యాంకుగా చూస్తే పార్టీలన్ని నష్టపోవడం తప్పదని హెచ్చరించారు. పూర్తిగా వ్యవసాయంపై ఆదారపడ్డ మున్నూరు కాపులు వెనక బడి పోతున్నర న్నారు. ప్రభూత్వపరంగా మున్నూరు కాపుల సామాజిక, ఆర్ధిక పోరాటనికి పిలుపునిచ్చా రు. రాష్ట్రవ్యాప్తంగా మబున్నూరు కాపులు క్షేత్రస్థాయిలో సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. 60 లక్షల మంది దాదాపు 24గు శాతం వున్న కాపులు కోసం కాంగ్రేస్ ప్రభూత్వం ముందుకొచ్చి కార్పోరేషన్‌తోపాటు 24 కోట్ల రూపాయల నిధులతో కోకాపేటలో మున్నూరు కాపు భవనం ఏర్పటు చే యాలని డిమాండ్ చేశారు. జనాభా దామాశిక ప్రాతిపధికన పార్లమెంటు ఎన్నిక ల్లో, ఎమ్మే ల్సీ ఎన్నికల్లో, కార్పోరేషన్ ఎన్నికల్లో గాని కాపులకు ఎక్కువ శాతం అవకాశం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్నూరు కాపులు సేవెళ ప్రసాద్ కుమార్ కాపులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఘనంగా గ్రాండ్ క్వీన్స్ లీడర్‌షిప్ అవార్డ్స్ 2024 - 48 మంది మహిళలకు సత్కారం



హైదరాబాద్, 12 మార్చి 2024: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొనిలయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ యువ, జిల్లా 320ఏ ప్రతిష్టాత్మకమైన 'గ్రాండ్‌క్వీన్స్ లీడర్‌షిప్ అవార్డ్స 2024' వేడుకలను గచ్చిబౌలిలోని క్లబ్ బొటానికాలో నిర్వహించింది. ఇది ఐదో సీజన్. ఈ ఈవెంట్‌ను సెలబ్రేషన్ మేకర్స్ ఆర్గనైజ్ చేశారు. రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ మద్దతు ఇచ్చింది. ఈ వేడుకలలో నలభై ఎనిమిది మంది మహిళలను సత్కరించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగాడాక్టర్ మీర్ నవాబ్ నాసిర్ అలీ ఖాన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అవార్డుల కన్వీనర్, వ్యవస్థాపకుడు డాక్టర్ సౌరభ్ సురేఖ, సహ వ్యవస్థాపకురాలురూపా సురేఖ మాట్లాడుతూ గ్రాండ్‌క్వీన్స్ క్లబ్ ఈ కాన్సెప్ట్‌పై ఏడు సంవత్సరాలుగా పని చేస్తున్నట్లు తెలిపారు. మహిళా అచీవర్స్, లీడర్స్ తో అద్భుతమైన సంఘాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ అవార్డుల కోసం 108 రంగాల నుంచి నామినేషన్లు ఆహ్వానించామని చెప్పారు. ఇది 5వ సంవత్సరంలో ఉందన్నారు. ఈ అవార్డులు 2020లో హైదరాబాద్‌లో ప్రారంభమయ్యా యని తెలిపారు. అప్పటి నుంచి భారతదేశం మొత్తం పర్యటిస్తోందన్నారు. గ్రాండ్ క్వీన్స్ కోల్‌కతా,భువనేశ్వర్, పాట్నా, అజ్మీర్ ఎడిషన్‌లు ఈ నెలలోనే జరగనున్నా యన్నారు. ఈ అవార్డు బంగ్లాదేశ్, యూఏఈ, యూఎస్ఏ, సింగపూర్, బెల్జియం తదితర దేశాల నుంచి విజేతలను కలిగి ఉందన్నారు. గ్రాండ్‌క్వీన్స్ క్లబ్ అనేది వర్కింగ్ ఉమెన్ ఫోరమ్ అన్నారు. వివిధ రంగాలు, వివిధ వయో సమూహంతో కూడిన్ నెట్వర్క్ అన్నారు. ఒకరికొకరు సహకరించుకోవడం, వృ్ఎద్ధి చెందడం లక్ష్యమన్నారు. ్రండ్ క్వీన్స్ మధ్య సహకారాన్ని పెంచడానికి గ్రాండ్ క్వీన్స్ కాన్ఫ్లూయెన్స్, గ్రాండ్ క్వీన్స్ టాలెంట్ వాక్, గ్రాండ్ హోమ్ చెఫ్ ఇండియా తదితర కార్యక్రమాలను ప్రవేశపెట్టారన్నారు. చేనేతను ప్రోత్సహించడానికి డాక్టర్ సౌరభ్ సురేఖా 'చర్ఖా ఫౌండేషన్' భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 15 మంది గ్రాండ్‌క్వీన్స్ చేనేత చీరలు ధరించారు. వీరంతా గ్రేస్‌ఫుల్ ర్యాంప్ వాక్ నిర్వహించారు. సారీ వాక్‌కు సెలబ్రిటీ ఫ్యాషన్ డైరెక్టర్ శ్రీకాంత్ గతాల కొరియోగ్రాఫ్ చేశారు. బ్యూటీ పార్ట్‌నర్‌గా ఆర్జే స్ప్లెండర్ బ్యూటీ అకాడమీ ఉంది. గ్రాండ్‌క్వీన్స్ కమ్యూనిటీ ఇప్పుడు హైదరాబాద్‌లోనే 200 పైగా గ్రాండ్‌క్వీన్‌లను కలిగి ఉంది. వీరిలో తొమ్మిది మంది గ్రాండ్‌క్వీన్‌లను షార్ట్‌లిస్ట్ చేశారు. ఈ తొమ్మిది మంది గ్రాండ్‌క్వీన్స్ 'క్వీన్ ఆఫ్ గ్రాండ్‌క్వీన్స్' అనే ప్రత్యేక టైటిల్ కోసం ఎంపిక ప్రక్రియ తర్వాత షార్ట్‌లిస్ట్ చేయబడ్డారు. 'క్వీన్ ఆఫ్ గ్రాండ్‌క్వీన్స్'.. అనికా ఖరా, ఛాయా శర్మ, కృ్ఎతిక శర్మ, ప్రవీణ్ నాయుడు తోట, డాక్టర్ సుధా జైన్,శిప్రా గాంధీ, డాక్టర్ తులసి కేబీ, పల్లవి వాలియా రాజ్, టీనా సిక్వేరా ఉన్మారు.48 అవార్డు గ్రహీతల జాబితా క్రింద్ ఉంది. విజేతలు యంగ్‌స్టార్ నాలుగు కేటగిరీలుగా ఉన్నాయి. కెరీర్/పనిని ఇప్పుడే ప్రారంభించిన వారు 25 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు, 25-35 సంవత్సరాల వయస్సు గల టార్చ్ బేరర్, వీరు డొమైన్‌లో కనీసం 3 నుంచి 7 సంవత్సరాలు ఉన్నవారు, నాయకులు 35 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉంటారు, వీరు డొమైన్‌లో కనీసం 10 నుంచి 15 సంవత్సరాలు ఉన్నవారు, మైలురాళ్లను సాధించిన వారు. స్టాల్‌వార్ట్‌లు 50 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు, వీరు డొమైన్‌లో కనీసం 25 సంవత్సరాలు ఉన్మవారు.ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి లయన్ హరినారాయణ్ భట్టాడ్, జిల్లా గవర్నర్, లయన్స్ డిస్ట్రిక్ట్ 320ఏ, లయన్ సీఏ ఎంకే పురోహిత్, లయన్స్ ఇంటర్నేషనల్ జీఎంటీ కోఆర్డినేటర్, ఎండీ 320, డాక్టర్ ప్రీతి రెడ్డి జీ, కన్సల్టెంట్ ఫెర్టిలిటీ, రెయిన్‌బో హాస్పిటల్, లయన్ సురేష్ జగ్నాని (జీఎల్టీ కోఆర్డినేటర్, 320ఏ), మోటివేషనల్ స్పీకర్ దర్పణ్ వాసుదేవ్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. యశ్వంత్ అగర్వాల్, డైరెక్టర్ - కాన్సెప్ట్ ఆంబియన్స్, డాక్టర్ ఎస్.రవీందర్, డాక్టర్ ఆశిష్ చౌహాన్, విశేష్ సిన్హా, వందనా షెటే, ఎంఎస్ ఆంచల్ అగర్వాల్, డాక్టర్ జియా హస్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు మానసిక ఆరోగ్యంపై మాట్లాడడం ప్రారంభించాలి, దాచుకోవడం తప్పు మానసిక వైద్య నిపుణులు

### మహిళలో మానసిక ఆరోగ్య సంబంధిత సమస్యలపై ఆమీర్ పేట మెట్రో స్టేషన్‌లో ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించిన ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మహిళలలో మానసిక ఆరోగ్య సమస్యలపై ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్, అమీర్ పేట అమీర్ పేట మెట్రో స్టేషన్ లో ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. మహిళలలో నానాటికీ పెరుగుతున్న ఒత్తిడి తో పాటూ వారు తమ మానసిక ఆరోగ్య సమస్యను బయటకి చెప్పుకోవడానికి సంకోచపడే పరిస్థితులలో వారికి మానసిక ఆరోగ్యంపై అవగాహన కలిపించడానికి ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ చేపట్టిన అవగాహన కార్యక్రమాలలో భాగంగా ఈ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, కౌన్సిలింగ్ సెషన్స్, మానసిక ఆరోగ్యంపై అవగాహన కలపించే కరపత్రాల పంపిణీ వంటి పలు కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా డా. నితిన్ కొండావురం, సైక్రియాటిస్టు, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ వారు మాట్లాడుతూ మానసిక ఆరోగ్య సమస్యలపై మనసు విప్పి మాట్లాడడం ఎంతో అవసరమని అన్నారు. ఇతర ఆరోగ్య సమస్యలలాగే మానసిక ఆరోగ్య సమస్యలు కూడా చికిత్సతో నయం అవుతాయని వీటి గురంచి మాట్లాడడం తప్పేమీ కాదని అవసరమైన సందర్భాలలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. మానసిక ఆరోగ్యంపై ఉన్న పలు ఆపోహలను ప్రక్కన పెట్టి దాని గురించి మాట్లాడుకోవడం చేయాలని అన్నారు.

## వెస్ట్ ఎండ్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 12) : లింగ భేదం లేకుండా మహిళలకు సమానత్వం కలిగి ఉండాలని వెస్ట్ ఎండ్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శాంతికుమార్ అన్నారు. మంగళవారం వెస్ట్ ఎండ్ కాలనీ సంక్షేమ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతికుమార్ మాట్లాడుతూ.. మహిళా శక్తిని అందరికీ తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుధాకర్, పద్మ, శోభారెడ్డి, శ్యామల, గాయత్రి, దుర్గభవానీ, ఉష, స్వాతి, విజయలక్ష్మి, అందరూ పాల్గొని మహిళా సాధికారత నారీ శక్తి గురించి మాట్లాడారు.

## మణికొండ మున్సిపల్‌లో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అవకతవకలు

**-అనుమతులు లేకుండా పర్మిషన్ -అవకతవకలకు పాల్పడ్డ గత టిపిఓ రాకేష్**

మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 12)ః మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మున్సిపల్ చట్టం ప్రకారం విల్లాలు కాని, అపార్ట్‌మెంటులు కాని, ఇండ్లు నిర్మాణం చేస్తున్న సందర్భంలో మున్సిపల్ చట్టం 25డి ప్రకారం 10శాతం మార్టిగేజ్ మున్సిపల్‌కి చేయాల్సి ఉంటుంది. గండిపేట రిజిస్ట్రేషన్ ఆఫీసు కాని, శేరిలింగంపల్లి రిజిస్ట్రేషన్ నందు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది. అలాంటి రిజిస్ట్రేషన్ చేయకుండా అనుమతులు మంజూరు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారి రాకేష్ 10.12.2021 న చేరి జనవరి 2024వరకు పనిచేశారు. ఈ సందర్భంగాఎల్.ఆర్ నెంబర్ టిపిఓ /7777/2023 సబ్ రిజిస్టార్ గండిపేట/నార్సింగి, ఎల్.ఆర్.నెంబర్. టిపిఓ / 7777/2023 సబ్ రిజిస్టర్ శేరిలింగంపల్లి, ఎల్ఆర్‌నెంబర్ 777/టిపిఓ/ మణికొండ/2023 సబ్ రిజిస్టర్ గండిపేట, ఎల్ఆర్‌నెంబర్. 777/టిపిఓ/మణికొండ 2023 సబ్ రిజిస్టార్ శేరిలింగంపల్లి మార్టిగేజ్ డిడిలు అందించని సందర్భంగా నిర్మాణాలను కూల్చివేస్తామంటూ కమీషనర్ హెచ్చరించారు. అయినా ఎటువంటి స్పందన లేకుండా ఉండడంతో పిరాయింపులు గుర్తించిన నిర్మాణాలను కూల్చివేస్తామని తె లిపారు.

## పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

హైదరాబాద్, మేజర్ న్యూస్:పద్మశాలీల సంక్షేమం మరియు అభివృఎద్ధి కొరకు బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుపై చేనేత దినోత్సవ వ్యవస్థాపకులు, వరల్డ్ వీవర్స్ ఫోరం అధ్యక్షులు ఎర్ర మాద వెంకన్న నేత హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు ఉన్న కార్పొరేషన్లు కేవలం చేనేత ఆధారంగా ఉన్న పద్మశాలి, చేనేత కుటుంబాలకి మాత్రమే అందుబాటులో ఉండేవి. పద్మశాలి జనాభాలో అత్యధిక శాతం వృఎత్తి వెలువల ఉన్నారు. వారి సంక్షేమం మరియు అభివృఎద్ధి కోసం పలు చర్యలు తీసుకోవలసిందిగా గత ప్రభుత్వాలను అభ్యర్థిస్తూ వచ్చాం. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం వృఎత్తి వెలుపల ఉన్న పద్మశాలీల ఆర్థిక మరియు సామాజిక అభివృఎద్ధి కొరకు పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం. ఈ కార్పొరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సుమారు 20 లక్షల మంది పద్మశాలీలకు ఒక భరోసాగా పని చేస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నాము. పద్మశాలి కార్పొరేషన్ పద్మశాలి కుల బంధువులకి మరియు ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేస్తూ పద్మశాలి సమాజంలో అత్యంత వెనుకబడిన వారికి వెన్నుదన్నుగా నిలవాలని ఆశిస్తున్నాము. పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సహకరించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ మరియు మాజీ విప్ ఈరవత్రి కుమార్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటుకు ముందడుగు వేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మంగళవారం జరిగిన కేబినెట్ సమావేశం లో ముదిరాజ్ ల చిరకాల వాంఛ అయిన కార్పేషన్ ఏర్పాటుకు ముందడుగు వేసిన నూతన ప్రభుత్వానికి , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,బీసీ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్లకు మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ,ప్రధాన కార్యదర్శి బి. సంజీవన్ కుమార్,గౌరవ అధ్యక్షులు బి. డా.జగన్ మోహన్ లు ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... గతంలో మెపా, వివిధ ముదిరాజ్ సంఘాల అభ్యర్థనల మేరకు కార్పేషన్ ఏర్పాటు చేయడం శుభపరిణామమని మీడియా తో అన్నారు.

# డిడిలు చెల్లించిన గొల్లకురుమలను ప్రభుత్వం ఆదుకోవాలని వినతి

**గత ప్రభుత్వ హాయంలో డి.డిలు చెల్లించినప్పటికి గొర్రెల పంపిణీ జరుగలేదని, తమకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డికి ఫిరోజ్‌నగర్, నాగిల్ల గ్రామాలకు చెందిన గొల్లకురుమల వినతి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 12): గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రెండో విడత గొర్రెల పంపిణీ యూనిట్లకు ఒక్కొక్కరం 43వేల పైచిలుకు రుసుము చెల్లించి నెలలు గడుస్తున్నా నేటికి తమకు గొర్రెల యూనిట్లు దక్కడం లేదంటూ మాడ్గుల మండలం నాగిల్ల, ఫిరోజ్‌నగర్ గ్రామాలకు చెందిన గొల్లకురుమలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి డిడిలు చెల్లించిన గొల్లకురుమలందరికి న్యాయం చేసేలా చూడాలని వారు కోరారు. ఈమేరకు ఫిరోజ్‌నగర్, నాగిల్ల గ్రామాల యాదవసంఘం నాయకులతో కలిసి ఆయా గ్రామాల గొల్లకురుమలు మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ రెండో విడత గొర్రెల పంపిణీపై గత ప్రభుత్వ హాయంలో జరిగిన నిర్లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా గొల్లకురుమలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పశుసంవర్ధకశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి కల్వకుర్తి నియోజకవర్గంలో రెండో విడత గొర్రెల పంపిణీకి డిడిలు చెల్లించిన గొల్లకురుమలందరికి న్యాయం జరిగేలా చూస్తామని భరోసానిచ్చారు. ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసినవారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూకుట్ల జంగయ్య, బిజెపి మండల ఉపాధ్యక్షులు కడారి జంగయ్యయాదవ్, ఆయా గ్రామాల యాదవసంఘం నాయకులు , గొల్లకురుమలున్నారు.

# ఆర్కపల్లి ఎస్సీ కాలనీల్లో సిసి రోడ్ల నిర్మాణాల పరిశీలన

**సిసి రోడ్ల నిర్మాణాలకు రూ.10లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుల కృతజ్ఞతలు**

కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 12) : మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామపంచాయతి పరిధిలోని ఎస్సీ కాలనీలలో మహత్మాగాంధీ జాతీయ ఉపాధి హామి పథకం నిధులతో చేపట్టిన రెండు సిసి రోడ్ల నిర్మాణ పనులను తాజా మాజీ సర్పంచ్, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి ఏర్పుల జంగయ్య మంగళవారం మండల కాంగ్రెస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు దండు శేఖర్‌గౌడ్, ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఏర్పుల శ్రీరాములు తదితరులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా సిసి రోడ్లను నాణ్యతగా చేపట్టాలని నిర్మాణ కాంట్రాక్టర్‌కు ఆయన సూచించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య మాట్లాడుతూ తమ గ్రామంలోని ఎస్సీ కాలనీల్లో రెండు సిసిరోడ్ల నిర్మాణాలకు 10లక్షల రూపాయల నిధులు కేటాయించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి కాలనీ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రాబోవు ఐదేండ్ల కాలంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి



ఆర్కపల్లిని సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దేలా కృషిచేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు , కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో సునిత మహేందర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కస్తూరి నరేందర్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 12) : రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల్లా కష్టపడి పని చేయాలని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి సునిత మహేందర్‌రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా సునిత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్‌పర్సన్‌గా తనకు మహేశ్వరం, రాజేంద్రనగర్ ప్రజలతో, నాయకులతో మంచి పరిచయాలు ఉన్నాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చేపట్టిన ఆరు గ్యారెంటీ స్కీమ్‌లకు ఆకర్షితులై తాము కాంగ్రెస్‌లో చేరానని అన్నారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మీద కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. అదే స్ఫూర్తితో ఎంపీ ఎన్నికల్లో పని చేయాలని కోరారు. ఒక్కో కార్యకర్త వంద మందిని చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. గతంలో కాంగ్రెస్ కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు అన్ని పోతాయని అన్నారు. పోరాటం చేసిన కార్యకర్తలను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కొత్త, పాత నాయకులు, కార్యకర్తలందరూ సమన్వయంతో పని చేయాలని కోరారు. ప్రజల్లో బలమున్న నాయకులను పార్టీలోకి తీసుకుందామని అన్నారు. భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల డీసీసీ అధ్యక్షులు రాంమోహన్‌రెడ్డి, చల్లా నర్సింహ్మారెడ్డి, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కస్తూరి నరేందర్, రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్మెన్ అనితారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాచమొల్ల సిద్దేశ్వర్, గండిపేట్, శంషాబాద్, శంషాబాద్ టౌన్ అధ్యక్షులు అశోక్ యాదవ్, శేఖర్ యాదవ్, సంజయ్, స్టేట్ మహిళా అధ్యక్షురాలు, బండ్లగూడ కృష్ణారెడ్డి, డప్పు నవీన్ కుమార్, చెక్కల ఎల్లయ్య, బండ్లగూడ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, ఇస్మాయిల్, ధనుంజయ్, ప్రవీణ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జల్‌పల్లి నరేందర్, తాజోద్దీన్, బీజేఎంసీ కార్పోరేషన్ బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్, తలారి ప్రేమ్‌కుమార్, భోగాల శ్రీనివాస్, కొరివి గణేష్, కే.వినోద్, కే.రాము, కొల్లూరు కిరణ్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.